క్లుప్తంగా

'గద్దరన్న యాది'ని జయప్రదం చేయాలి

కోదాడ : తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేస్తూ ఆదివారం కోదాడలో నిర్వహిస్తున్న గద్దరన్న యాదిలో.. ఉద్యమకారుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు, ఎస్ఎం శ్రీకాంత్‌యాదవ్ కోరారు. శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పోలంపల్లి బాబు, రేపాకుల నరేష్, సురేష్, పోలంపల్లి సైదులు, బాలెబోయిన ఉపేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల సర్వే

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురం శివారులో బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన వ్యవసాయ భూములను రెవెన్యూ డివిజన్ అధికారి ఉత్తర్వుల మేరకు డివిజనల్ సర్వే అధికారి వంశీధర్ శుక్రవారం సర్వే చేశారు. ఈ సర్వే శుక్రవారం నుంచి వారం రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ భూముల కౌలు రైతులు, రైతులు, సర్పంచ్ తప్పకుండా హాజరు కావాలని ఆలయ ఈఓ ఎంపి లక్ష్మణరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందు సైదులు, మండల సర్వేయర్లు రోజన్‌కుమార్, నరేష్, గౌస్, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, ఉపేందర్, గోపాలకృష్ణ, కోటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో మహిళ మృతి



శంభమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మేళ్లచెరువు: మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి తల్లి శంభమ్మ గుండెపోటుతో మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం ఆమె కూలీలతో కలిసి ట్రాక్టర్‌పై పొలానికి వెళ్లింది. తిరిగి వస్తున్న క్రమంలో ఆమె కళ్లు తిరిగి డ్రైవర్‌పై పడిపోయింది. దీంతో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. కాగా శంభమ్మ అంతకుముందే గుండెపోటుతో మృతిచెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, యాదాద్రి భువనగిరి అదనపు కలెక్టర్ వీరారెడ్డి నివాళులర్పించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఆర్‌పీలు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్‌పీలకు వేతనం నెల రూ.2వేలు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీలు శుక్రవారం నేరేడుచర్లలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, కార్మిక విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉపేందర్, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జ్ సత్యనారాయణరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మార్కెండేయ, కౌన్సిలర్ బాషా, నాయకులు సుందరయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, రాములు, వెంకన్న ఆర్‌పీ యూనియన్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, నాగమణి తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమంలో దళిత జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

హుజూర్‌నగర్: తెలంగాణ ఉద్యమంలో దళిత జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని ఎంజేఎఫ్ నాయకులు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఎంజేఎఫ్ నియోజకవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రఘు, రవీందర్, రాకేష్, మధు, శ్యామ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు బాధ్యతను పెంచుతాయి



ఉత్తమ ఉపాధ్యాయుడు ఉపేందర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అనంతగిరి : అవార్డులు బాధ్యతను పెంచుతాయని గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ మోత్కూరి నర్సింహచారి చైర్మన్ అన్నారు. మండల పరిధిలోని గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మండవ ఉపేందర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, హరికిషన్, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ రమణ, కృష్ణ, ఉపాధ్యాయులు నాగజ్యోతి, అశోక్‌రెడ్డి, బాలాజీ, లక్ష్మీనర్సయ్య, విజయ్, వెంకటరత్నం, జానకి రాములు, రంగారావు, నాగేశ్వరరావు, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సమ్మె



కోదాడ : ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు



మఠంపల్లి : మహిళా కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న బాలునాయక్



మేళ్లచెరువు : నిరవధిక సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు

కోదాడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులు కోదాడ ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ముత్యాలు మాట్లాడుతూ.. గడిచిన 20 ఏళ్లుగా వెయ్యి రూపాయల వేతనంతో కార్మికులు పని చేస్తున్నారని, 8 నెలల క్రితం సీఎం కేసీఆర్ అదనంగా రెండు వేల రూపాయల వేతనం ఇస్తామని ప్రకటించినా నేటివరకు అమలు కాలేదని అన్నారు. కార్మికులకు నెలకు రూ. 18,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతమ్మ, అన్నపూర్ణమ్మ, గీత, నాగలక్ష్మి, ధనలక్ష్మి, పుష్ప, ఖైరున్నీసా, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

మఠంపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండిపెడుతున్న మహిళా ఏజెన్సీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఎం కేసీఆర్ కార్మికులకు రూ.1000 వేతనం నుంచి నెలకు రూ.3000 అందజేస్తానని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసమియా, పాడిశెట్టి రాము, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రమల్ల శాంతాకుమారి, ధనమ్మ, గోవిందమ్మ, మంగమ్మ, సాలమ్మ, లచ్చిరాం, కుమారి, సోమమ్మ, మాదురి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేళ్లచెరువు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు పెంచిన వేతనాలకు చెల్లించడానికి బడ్జెట్ విడుదల చేయడంతో పాటు కొత్త మెనూ బిల్లు, అదేవిధంగా పెండింగ్ బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో దానయ్య, ప్రమీల, సైదమ్మ, నాగేంద్రమ్మ, భూలక్ష్మి, అచ్చుతరావు, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వేడుకలతో ఆనందం



సామూహిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

కోదాడరూరల్ : పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపుదామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో సెప్టెంబర్‌లో నెలలో జరుపుకునే పలువురి రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుక సందర్భంగా వారితో కేక్ కట్ చేసి మాట్లాడారు. వృద్ధాప్యంలో మానసిక సమస్యలకు దూరంగా ఉండాలని, ఆనందంగా గడిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించిన మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, కార్యదర్శి వై.లక్ష్మీనర్సయ్య, బొల్లు రాంబాబు, హమీద్‌ఖాన్, సీహెచ్.వరప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, రఘువరప్రసాద్, అక్కిరాజు బాబు తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓపై చర్య తీసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఎంపీడీఓపై చర్య తీసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మండల పరిషత్ పరిధిలో వివిధ రకాల నిధుల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలతో పాటు సాధారణ, ఇతర నిధుల ద్వారా డ్రా చేసిన వాటి వివరాలను ఇవ్వమని కోరినా ఎంపీడీఓ శాంతకుమారి ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. మండల పరిషత్ సాధారణ నిధుల నుంచి ఇతర ఖర్చులు పెట్టినప్పుడు ముందస్తుగా దానికి సంబంధించిన నోట్ ఫైల్ ఎంపీపీ అనుమతి లేకుండా ఖర్చు చేస్తున్నారని, ఆ విషయంపై పలుమార్లు వివరాలు కావాలని అడిగినప్పటికీ ఎంపీడీఓ ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జెడ్పీ సీఈవో సురేష్‌బాబుకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఎంపీపీ తెలిపారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి



ఎమ్మెల్యే సైదిరెడ్డితో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని పట్టణ రైతు సంఘం నాయకులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కోరారు. శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడమ కాలువ కింద ఆయకట్టులో రైతులు సాగు చేసిన పంట ప్రస్తుతం పొట్టదశకు చేరుకుందని చెప్పారు. ఈ తరుణంలో సాగర్ నీటిని విడుదల చేస్తే పంటలను రక్షించినవారు అవుతారని చెప్పారు. కరెంట్ సమస్య పరిష్కరింఆచలని ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కాలువ లైనింగ్ పనుల వల్ల నీటిని విడుదల ఆలస్యమైందని త్వరలోనే నీటి విడుదల చేస్తారని చెప్పారు. విద్యుత్ సీఎండీతో మాట్లాడి 24 గంటల కరెంటు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, రైతు సంఘ నాయకులు జి.వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

నడిగూడెం : మండల పరిధిలోని తెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. పాలకవర్గం రద్దు కావడంతో పర్సన్ ఇన్‌చార్జ్ ఇందిర మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో సేవలందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చూస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, సీఈఓ ప్రభాకర్‌రావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



హుజూర్‌నగర్ : ర్యాలీగా వెళ్తున్న మల్లు లక్ష్మి, మహిళా నాయకులు

హుజూర్‌నగర్ : వచ్చే ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కోరార శుక్రవారం హుజూర్‌నగర్‌లో చలో ఢిల్లీ జాత ముగింపు సభ తంగెళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన, పార్లమెంట్ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధం లేకుండా 2024 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ర్యాలీ జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా బిల్లును కేంద్రం ఎన్నికల కోసమే ప్రవేశపెట్టిందని ఆమె ఆరోపించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆమె విమర్శించారు. ముందుగా పట్టణంలో ప్రచార జీపు యాత్రకు స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.జ్యోతి ప్రధాన కార్యదర్శి ఎం.సైదమ్మ, నాయకురాళ్లు జ్యోతి, లక్ష్మి, రజిత, లింగమ్మ, నాగమణి, ఝాన్సీ, వాణి, శోభారాణి, అచ్చమ్మ, రామనర్సమ్మ, నాగలక్ష్మి, గోవిందమ్మ, మల్లీశ్వరి, అరుణ, యశోద, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మహిళా బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని 2023 ఎన్నికల్లో అమలు చేయబోమని చెప్పడం మహిళలను మోసం చేయడమేనని రాష్ట్ర మహిళా సంఘం కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం మునగాలలో నిర్వహించిన జీపుజాతా ప్రచారంలో ఆమె మాట్లాడారు. మహిళా బిల్లును 2023లో అమలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న డ్రామా అని విమర్శించారు. మహిళా బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, మహిళా సంఘం నాయకురాళ్లు ఎం.జ్యోతి, జె.విజయలక్ష్మి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, మహిళలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మునగాల : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆమె సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించాలని, అర్హత కలిగిన ఆశా వర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరునెలల పీఆర్సీని తక్షణమే చెల్లించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు వాణి, ఆశా వర్కర్లు సైదమ్మ, లక్ష్మి, వనజ, రమణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న మైహోం చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయ 25 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఈ సదర్భంగా భాగవత దశమ స్కంద హవనం, పారాయణ ప్రవచనాలు అదేవిదంగా సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం వంటివి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైహోం ఇండస్ట్రీస్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు దంపతులు, రామ్మోహనరావు దంపతులు, వినోద్ రావు, వీఎస్ నారంగ్, చంద్రశేఖర్ పాండే, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల : గర్భిణులు రక్తహీనత నివారణకు న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, వైద్యాధికారి నాగిని, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, గ్రంథలయ చైర్మన్ మార్కెండేయ, మత్స్యశాఖ చైర్మన్ వీరయ్య, బీఆర్ఎస్ పట్టణ ఎన్నికల ఇన్‌చార్జ్ సత్యనారాయణరెడ్డి, సైదులు, సూపర్‌వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, సిబ్బంది నర్సయ్య, యశోద, పుష్పావతి, సునిత తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నేరేడుచర్ల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ అలక సరితసైదిరెడ్డి, మేనేజర్ అశోక్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు హుస్సేన్, జానకిరాములు, ఆర్‌పీ జనార్దన్, పారిశుధ్య కార్మికులు ఎల్లమ్మ, జానీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని దద్దనాల చెరువు కాలనీకి చెందిన పలువురు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్ము శ్రీను, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ఆరు గ్యారంటీలు

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గడపగడపకు ఆరు గ్యారంటీలను అందిస్తుందని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి కోరారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని 34వ వార్డులో ఆమె గడప గడపకు ఆరు గ్యారంటీల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి ఆరు గ్యారెంటీల పత్రాన్ని పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కోదాడలో కాంగ్రెస్ పార్టీ 50 వేల మెజార్టీతో గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, గంధం యాదగిరి, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కోదాడరూరల్ : మండల పరిధిలోని గణపవరంలో మృతి చెందిన పిడమర్తి అనసూర్యమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శనివారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన పిడమర్తి అనంత, జాబిశెట్టి బుచ్చమ్మ కుటుంబాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న రాములు, పుష్పావతిలను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు తాము, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు.

24 గంటల విద్యుత్ ఇవ్వాలని వినతి



హుజూర్‌నగర్: విద్యుత్ డీఈ వెంకట కిష్టయ్యకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ ఇవ్వాలని సీపీఎం నాయకులు కోరారు. ఈమేరకు సీపీఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీఈ వెంకటకిష్టయ్య, ఏడీఈ సక్రునాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామని పేపర్లలో పదే పదే ప్రకటనలు ఇస్తున్నారని కానీ ఆచరణలో అది ఎక్కడ కనిపించడం లేదని ఆరోపించారు. కరెంటులో ఎక్కువ ఓల్టేజ్ రావటంతో రైతుల మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వరి పంట పొట్ట దశకు చేరుకుందని, సరిపడా నీరు అందకపోతే దిగుబడి పూర్తిగా తగ్గి రైతులు తీవ్ర నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.పాండు, పల్లె వెంకటరెడ్డి, డి.బ్రహ్మం, మురళి, హుస్సేన్, శీలం శ్రీను, వెంకటరెడ్డి, యోన, వెంకన్న, వీరస్వామి, వెంకటి, కృష్ణ తదితరులు ఉన్నారు.

తొగర్రాయి సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

కోదాడరూరల్ : వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ ఇవ్వాలని కోరుతూ మండల పరిధిలోని తొగర్రాయి సబ్‌స్టేషన్ ఎదుట శనివారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పుకుంటూ కేవలం 10 నుంచి 12 గంటలు మాత్రమే ఇస్తోందని అన్నారు. ఈ ఏడాది కాలం కాకపోవడంతో సాగర్ నీరు రాలేదని దీంతో బావులు, బోర్ల కింద సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని తెలిపారు. 24 గంటల విద్యుత్ ఇస్తే పంటలను ఎండిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు. దాదాపు గంటసేపు ధర్నా చేయడంతో కోదాడ, మేళ్లచెరువు రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపచేశారు. ఈ ధర్నాలో తొగర్రాయి, గుడిబండ, కాపుగల్లు గ్రామాల రైతులు ఉన్నారు.

స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటు



నడిగూడెం : స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్ల : నివాళులర్పిస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

కోదాడ : దేశ ప్రజల ఆకలి తీర్చడానికి జీవితాంతం పరిశోధనలు చేసిన మహనీయుడు, హరితవిప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ మృతి దేశ రైతాంగానికి తీరని లోటని జిల్లా రైతు బంధు సభ్యుడు ఈదుల కృష్ణయ్య, సామాజిక కార్యకర్త, ఆర్థికరంగ విశ్లేషకుడు బడుగులు సైదులు శుక్రవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. అన్నదాతలను ఆదుకోవడానికి ఆయన చేసిన సూచనలను ప్రభుత్వాలు అమలు చేయడమే ఆయనకు మనం సమర్పించే నివాళి అని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా ఆకలి తీర్చడానికి వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంతో పాటు మేలుజాతి వంగడాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులను రుణ విముక్తులను చేయడానికి ఆయన చేసిన సూచనలను అమలు చేయాలని వారు కోరారు.

రైతు పితామహుడు స్వామినాథన్

నడిగూడెం : రైతు పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ అని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎంఎస్.స్వామినాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి స్వామినాథన్ ఎన్నో సిఫారసులు అందించారన్నారు. కార్యక్రమంలో దేవరంగుల వీరన్న, తిరుమలి, వీరయ్య, దుర్గారావు, వెంకన్న, రామారావు, నరసయ్య, ప్రసాద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు ఘన నివాళి

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని అరిబండి భవనంలో శుక్రవారం వ్యవసాయ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ఎన్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతు సంఘం కమిటీ సభ్యుడు పాతూరి శ్రీనివాస్‌రావు రైతు సంఘం నాయకులు తిరుపతయ్య, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సైదులు, ఏసు, వెంకన్న, నాగమణి తదితరులు ఉన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

మఠంపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో సాగునీరు సక్రమంగా అందించేందుకు చెక్‌డ్యాములు నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని లింక్ రోడ్లకు బీటీ వేసేందుకు కోట్లాది రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కాగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఎంఈఓ చత్రునాయక్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

చిలుకూరు : మండల కేంద్రంలో మేరా మాటీ–మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు, దొడ్డా పద్మ ఇంటి వెళ్లి వారి ఇంటి నుంచి మట్టి సేకరించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సందీప్, తపాల శాఖ అధికారులు, సిబ్బంది కోటయ్య, మతిన్, గోపమ్మ, శ్రీకాంత్, శ్రీనివాస్‌రావు, మల్లయ్య, అశోక్, యాకుబ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలి



మఠంపల్లి : వినాయకుడి మండపం వద్ద మాట్లాడుతున్న పద్మావతిరెడ్డి



చిలుకూరు : వినాయకుడికి పూజలు చేస్తున్న డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్, ఎస్ఐ శ్రీనివాస్, సర్పంచ్



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో..

మఠంపల్లి : ప్రజలపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీఎస్‌రెడ్డి కాలనీ, ముదిరాజ్ కాలనీలలో గణేష్ మండపాలను ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్‌లు కర్నె రమణవెంకటేశ్వర్లు, ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, రజితాసామ్యేలు, మహిళలు, నాయకులు ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కోళ్లపూడి వెంకయ్య, గోవిందునాయక్, సుజాతాసక్రునాయక్, విజయాబాలనాయక్, నాయకులు కిషోర్‌రెడ్డి, సక్రునాయక్, ఎల్లారెడ్డి, రామిరెడ్డి, గురువయ్య, మహేష్‌గౌడ్, వీరబాబు, చంద్రయ్య, శౌరి తదితరులు ఉన్నారు.

చిలుకూరులో డీఎస్పీ పూజలు

చిలుకూరు : మండల కేంద్రంలోని వినాయక విగ్రహం వద్ద శుక్రవారంకోదాడ డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్, ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, సర్పంచ్ కొడారు బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద శుక్రవారం పూజలు, అన్నదానం, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.

గడ్డిపల్లిలో మహా అన్నదానం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న హాజరయ్యారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎఆర్ఓ శివారెడ్డి, మన్నెం వేణుయాదవ్, మహేష్, రాంబాబు, శ్రీను, నరేష్, సునిల్, సాయిబాబా, మధు, తిరుపతి, అంజి తదితరులు ఉన్నారు.

ఘనంగా గణేశ్ శోభాయాత్ర

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో శ్రీమణికంఠ యూత్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్రను శుక్రవారం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ సలీమారంజాన్, షేక్ అలీపాషా, గోపాల్, నాగలింగం, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల పరిధిలోని అమీనాబాద్‌లో వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత బీవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర పుల్లారెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణిపుల్లారెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కత్రం నాగేందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.22 వేలు పలికిన లడ్డూ

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూను శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో వ్యాపారస్తుడు యారవ సురేష్ రూ.22 వేలకు కైవసం చేసుకున్నాడు. అనంతరం వినాయకుడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.